## కార్యక్రమ వివరాలు

**19.8.2016 ఉ॥ 6.30 గం॥ 7.30 గం॥ మధ్య సమయంలో...!**

స్థలం : సీతానగరం తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా.

కృష్ణానదిలో : శ్రీశ్రీశ్రీ త్రిదండిశ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారితో కలిసి సమతా స్నానం.

### ఉదయం 10 గం. నుండి సాయంత్రం 4 గం.వరకు

- యన్.ఆర్.ఐ మెడికల్ కళశాల ప్రాంగణం, మంగళగిరి, గుంటూరు జిల్లా నందు శ్రీ రామానుజ 'సమతాసందేశ' సభ.
- శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారు, ఇతర స్వామిజీల, పెద్దల ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు.
- ఈ ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి వారు నిర్వహిస్తున్న "బ్రహ్మయజ్ఞం"లో పాల్గొని, ప్రసాదాన్ని స్వీకరించి, తరిద్దాం.
- పుష్కరస్నానం చేద్దాం!

సమతాసందేశం విందాం!

బ్రహ్మయజ్ఞ ప్రసాదాన్ని స్వీకరిద్దాం!

'దాస వైభవం' చాటుదాం!

జై శ్రీమన్నారాయణ!


వివరములకు:

08645 272929, 272353, 77995 27275, 98496 51203, 83318 10945

Email: vikasataranginioffice@gmail.com

jetsitanagaram@yahoo.com

visit us: www.chinnajeeyar.org


జై శ్రీమన్నారాయణ!

పరమహంస పరివ్రాజకులు

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి ప్రత్యక్ష పర్యవేక్షణలో...!

## వికాసతరంగిణి నిర్వహించు

# సమతా స్నానము



ప్రియ భగవద్బంధువులారా !

మానవ సౌభ్రాత్రాన్ని కోరే 'విశ్వ సంస్కృతి' గా మన తాత్విక చింతనను ప్రకాశింపచేసిన త్రిమతాచార్యులు - శ్రీ శంకరాచార్యులు, శ్రీ రామానుజాచార్యులు, శ్రీ మధ్వాచార్యులు. ధర్మమార్గ ప్రబోధకులైన ఈ ముగ్గురు మహానుభావులలో ఒకరైన **శ్రీ రామానుజాచార్యుల సహస్రాబ్ది వేడుకలను 2016 మే నుండి 2017 మే వరకు ప్రపంచమంతా జరుపుకొంటున్నది.**

శ్రీ రామానుజాచార్యులు క్రీ.శ. 1017 లో అవతరించి భక్తిమార్గ ప్రబోధకులుగా ప్రఖ్యాతి గాంచారు. వీరు ఉపనిషత్తులను, బ్రహ్మసూత్రాలను, భగవద్గీతను లోతుగాఅధ్యయనం చేసి సుబోధకంగా వ్యాఖ్యానించారు. వారు అందించిన తాత్త్వికధార **'విశిష్టాద్వైతం'**గా ప్రసిద్ధి పొందింది.

శ్రుతుల సారాన్ని సామాన్యులు సైతం స్వీకరించే విధంగా ఇతిహాస, పురాణ, ఆగమాదులను సమన్వయపరచి ప్రపత్తి మార్గాన్ని శ్రీ రామానుజులు ప్రకాశింపచేశారు.

మన వేద ఋషుల హృదయాన్ని ప్రజల గుండె చప్పుడులో వినిపింపచేసిన దార్శనికులు శ్రీ రామానుజులు.

శ్రీ రామానుజులు గొప్ప మేధావి, తత్వవేత్త, రచయిత, మార్గదర్శకుడు. అన్నింటికీ మించి గొప్ప మనిషి. పేదల కోసం, దళితుల కోసం, ఉపేక్షితుల కోసం వారి హృదయం ద్రవించింది.

దీనులకు, ఆర్తులకు అండగా నిలబడి వారికి గౌరవాన్ని, మర్యాదను, గుర్తింపును శ్రీ రామానుజాచార్యులు అందించారు. వారు తమ సుదీర్ఘ జీవన ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లను, సవాళ్ళను, కఠిన పరీక్షలను ఎదుర్కొన్నారు. విద్యార్థిగా, గృహస్తుగా, సన్యాసిగా, సంస్కర్తగా వారు ఎన్నో జటిల సమస్యలను, కష్టాలనుతట్టుకుని సమాజానికి ఉత్తమ ప్రేరకులుగా నిలిచారు.

శ్రీ రామానుజాచార్యుల విశాలహృదయం, సునిశిత మేధాశక్తి, అద్భుతమైన సమన్వయ శక్తి, సంఘటనా నైపుణ్య చతురత, సహన, సౌశీల్యాలు సకల మానవ జాతికి సదా ఆదర్శం. వైవిధ్యాన్ని ప్రకృతి యొక్క కళగా, ఏకత్వాన్ని భగవంతుని యొక్క హృదయంగా దర్శించి శ్రీ రామానుజాచార్యులు తమ బోధనలలో వాటిని సాకారం చేశారు. సమకాలీన సమాజానికి, భవిష్యత్ తరాలకు శ్రీ రామానుజాచార్యుల చింతన, ఆచరణల అవసరం ఎంతో ఉన్నది.

శ్రీ రామానుజాచార్యులు “భగవంతుడు ఒక్కడే! ఆయన దయామయుడు. అసమానుడు. ఆయనకు సాటి అయిన వారు మరొకరు లేరు. బ్రహ్మ నుండి గడ్డి పరక వరకు సర్వమూ ఆయనకు లోబడి ఉన్నదే. కనుక విశ్వశరీరి, విశ్వాత్మ అయిన ఆ దైవం యొక్క అనంత కళ్యాణగుణాలను ఉపాసించడమే మన జ్ఞానానికి ప్రయోజనం.

లోకోపకారకుడైన ఆ దైవానికి లొంగి, దాసులమై ఆయనను ప్రేమించడమే మన అవగాహనకు ప్రయోజనం. చావుపుట్టుకలకు కారణమైన రాగద్వేషాల వ్యామోహాన్ని తొలిగించే శక్తి ఆ దైవానికే ఉంది. ఆ దైవాన్ని ప్రేమించి, ఆయన దేహమైన ఈ జగత్తును దాసభావనతో సేవించడమే మన బ్రతుకుకు ప్రయోజనం”.

'దాస' వైభవాన్ని ప్రకటించిన శ్రీ రామానుజాచార్యుల మహోద్యమానికి వారసులుగా (మిత్త అయ్యళ్వార్) 'మాలదాస', 'మాదిగదాస' వంటి కులాలు ఇప్పటికీ సజీవ సాక్ష్యాలుగా మన మధ్య ఉన్నాయి.

వినయంతో, విజ్ఞానంతో, ప్రేమతో ఆ దైవానికి తలవంచి ఆ దైవం యొక్క ప్రేమను పొందడానికి అందరమూ సమానులమే అన్న శ్రీ రామానుజాచార్యుల సందేశాన్ని స్మరించుకునేందుకు ఒకచోట సమావేశమౌదాం!

శ్రీ రామానుజాచార్యుల బాటలో పయనిస్తూ 'దాస' వైభవాన్ని లోకానికి చాటుతున్న మహానుభావులు **శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి** వారి పిలుపు మేరకు ఆగస్టు 19వ తేదీన మనమందరమూ 'సమతా స్నానం' చేసి తరిద్దాం.శ్రీరామానుజాచార్యులజీవిత సారమైన సమతా సందేశాన్ని తెలుసుకుందాం !! ఆచరిద్దాం!!!

